10,000 స్కాలర్‌షిప్పులు!

చదువుపై శ్రద్ధ, తెలివితేటలు ఉన్నప్పటికీ ఆర్థికంగా సరైన ప్రోత్సాహం లేకపోవడంతో చాలామంది విద్యార్థినులు చదువులకు దూరమవుతున్నారు. ఉద్యోగిగా, అధికారిగా, వ్యాపారవేత్తగా, వృత్తినిపుణులురాలిగా... బహుముఖ రంగాల్లో రాణించడానికి విద్య పాత్ర కీలకం. దీనిద్వారానే వాళ్లు భవిష్యత్తులో ఆర్థికంగా నిలదొక్కుకోవడం సాధ్యమవుతుంది. అయితే ఇదంతా కార్యరూపం దాల్చడానికి చదువులో వాళ్లను ప్రోత్సహించడం తప్పనిసరి. ముఖ్యంగా సాంకేతిక విద్య దిశగా మహిళలు అడుగులేస్తే అవకాశాలను అందిపుచ్చుకోవడం తేలికవుతుంది. ఈ దిశగా వాళ్లకు ఆర్థికంగా అండగా నిలవడానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ).. డిప్లొమా, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థినుల కోసం స్కాలర్‌షిప్పులు ఏర్పాటుచేసింది. ప్రగతి పేరుతో ఏటా పదివేల మందికి వీటిని అందిస్తోంది.

ఎవరు అర్హులు?

డిప్లొమా లేదా ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం, అలాగే లేటరల్ ఎంట్రీలో డిప్లొమా లేదా ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం కోర్సుల్లో చేరినవారు ఏఐసీటీఈ అందించే ప్రగతి స్కాలర్ షిప్పులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎన్నెసి?

డిప్లొమా స్థాయిలో 5000 మందికి, డిగ్రీ (ఇంజినీరింగ్)లో 5000 మందికి వీటిని అందిస్తారు. ఎంపికైతే ఏడాదికి రూ.యాభై వేలు చొప్పున డిప్లొమా వాళ్లకు మూడేళ్లు, ఇంజినీరింగ్ కోర్సులు చదువుతున్నవారికైతే నాలుగేళ్లు చెల్లిస్తారు. లేటరల్ ఎంట్రీలో చేరినవారికి డిప్లొమా అయితే రెండేళ్లు, ఇంజినీరింగ్ అయితే మూడేళ్లపాటు ఇవి అందుతాయి.

ఇవీ నిబంధనలు

- ఒక కుటుంబం నుంచి ఇద్దరు బాలికలు మాత్రమే ఈ స్కాలర్‌షిప్పులకు అర్హులు
- తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.8 లక్షల కంటే తక్కువగా ఉండాలి.
- ఏఐసీటీఈ గుర్తింపు పొందిన సంస్థల్లో డిప్లొమా లేదా బీటెక్ కోర్సులో చేరి ఉండాలి. అలాగే ప్రథమ సంవత్సరం లేదా లేటరల్ ఎంట్రీలో ద్వితీయ సంవత్సరంలో చేరినవాళ్లే ఈ స్కాలర్‌షిప్పులకు అర్హులు.

దరఖాస్తులు

వెబ్‌సైట్‌లో లభిస్తాయి. ఆన్‌లైన్‌లోనే పూర్తిచేయాలి. జతచేయాల్సిన సర్టిఫికెట్లను పీడీఎఫ్ విధానంలో స్కాన్ చేసి మెయిల్ చేయాలి.

దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: డిసెంబరు 31
వెబ్‌సైట్: https://scholarships.gov.in/

ఎంపిక ఎలా?

డిప్లొమా అభ్యర్థులైతే పదో తరగతిలో సాధించిన మార్కుల మెరిట్ ఆధారంగా వీటికి ఎంపిక చేస్తారు. పదో తరగతికి డిప్లొమాలో చేరడానికి మధ్య రెండేళ్ల కంటే ఎక్కువ వ్యవధి ఉండరాదు. ఇంజినీరింగ్‌లో చేరినవారైతే ఇంటర్‌లో సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుని స్కాలర్‌షిప్పులు కేటాయిస్తారు.

ఎంత మొత్తం?

ఎంపికైనవారి బ్యాంకు ఖాతాలోకి నేరుగా ఏటా రూ.యాభై వేలను జమ చేస్తారు. దీన్ని ఫీజు, వసతి, పుస్తకాలు, కంప్యూటర్... తదితర ఖర్చుల కోసం వెచ్చించుకోవచ్చు. ముందు సంవత్సరాల చదువులో చూపిన ప్రతిభ ఆధారంగా తర్వాతి సంవత్సరాలకు వీటిని కొనసాగిస్తారు.

రాష్ట్రాల వారీగా..

దేశవ్యాప్తంగా అందించే ఈ స్కాలర్‌షిప్పులకు రాష్ట్రాలవారీ కోటా విధించారు. దీని ప్రకారం ఇంజినీరింగ్ విభాగంలో ఏపీ నుంచి 566 మందికి, తెలంగాణ నుంచి 424 మందికి ఇవి దక్కుతాయి. ఏపీలో డిప్లొమా చదువుతున్న విద్యార్థినుల్లో 318 మందికి, తెలంగాణలో 206 మందికి వీటిని అందిస్తారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రభుత్వ నిబంధనల మేరకు కేటాయింపులు ఉంటాయి.

వేరే గ్రూపులోకి మారిపోవాలా?

ఇంజినీరింగ్ చేయాలని.. ఇంటర్‌లో ఎంపీసీ గ్రూప్ తీసుకున్నాను. కానీ నాకు లెక్కలంటే భయం. ఇప్పుడు వేరే గ్రూపులోకి మారిపోవాలా ... ఎలాగోలా నెట్టుకురావాలా? – సుధాకర్

■ ఇంజినీరింగ్ చేయాలని ఎంపీసీ గ్రూప్ తీసుకోవడం సరైన నిర్ణయమే! కానీ మ్యాథ్స్ అంటే భయం అంటున్నారు. ఈ భయం ఎప్పటినుంచి ఉంది? మీకు పదో తరగతిలో మ్యాథ్స్‌లో ఎన్ని మార్కులు వచ్చాయి? హైస్కూల్‌లో మ్యాథ్స్ టీచర్ సరిగా చెప్పకపోవడం వల్ల కానీ, కుటుంబంలో అక్క/అన్న మ్యాథ్స్‌లో ఫెయిల్ అవ్వడం వల్ల కానీ ఇలాంటి భయాలు మొదలవుతాయి. తోటి మిత్రులు అదే పనిగా మ్యాథ్స్ పట్ల భయం కలిగే మాటలు చెప్పడం వల్లనో, ఇప్పుడు ఇంటర్లో మ్యాథ్స్ లెక్చరర్ సరిగా చెప్పకపోవడం వల్లనో కూడా ఇలా జరగొచ్చు.



నాకు తెలిసిన ఒక విద్యార్థి మీలాగే మ్యాథ్స్ అంటే భయపడి ఇంటర్‌లో దాన్ని పద్ధ నుకొని బైపీసీ చదివి, మెడికల్ ఎంట్రన్స్‌లో విఫలమయ్యాడు. తరువాత ఇంటర్‌లో ఉన్న నాలుగు మ్యాథ్స్ పేపర్లను ప్రైవేటుగా రాసి ఎంసెట్ ద్వారా ఇంజినీరింగ్ పూర్తిచేశాడు. యూఎస్‌లో ఎమ్మెస్ చేసి, ప్రస్తుతం అక్కడే ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పెద్ద హోదాలో పనిచేస్తున్నాడు. మీరు కూడా మ్యాథ్స్‌పై భయం పోగొట్టుకొని, ఇంటర్ పూర్తిచేసి, మంచి కాలేజీలో మ్యాథ్స్‌తో ఎక్కువగా అవసరం లేని బ్రాంచితో ఇంజినీరింగ్ పూర్తిచేసుకోవచ్చు. ఒకవేళ, మీరు ఇప్పుడు ఎంపీసీ గ్రూపు నుంచి వేరే గ్రూపునకు మారినా, భవిష్యత్తులో మీరు రాయబోయే ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల్లో అరిథ్‌మెటిక్/ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్/ లాజికల్ రీజనింగ్/ డేటా ఇంటర్‌ప్రెటేషన్ లాంటి సబ్జెక్టులకు మ్యాథ్స్‌లో ప్రాథమిక పరిజ్ఞానం చాలా అవసరం. ఇంజినీరింగ్ చదవడం కోసం కాకపోయినా భవిష్యత్తులో మెరుగైన ప్రభుత్వ ఉద్యోగం పొందడం కోసమైనా ఇంటర్‌లో మ్యాథ్స్ చదవడం ఉపయోగకరంగా ఉంటుంది. అవసరమైతే మ్యాథ్స్‌కు ట్యూషన్‌కు వెళ్లండి. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయం తీసుకోండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

ఆపరేషన్స్

సంస్థ: బ్యాక్ టు బేసిక్స్ లెర్నింగ్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 19
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం ☛ internshala.com/i/c6c351

మార్కెటింగ్ అనలిటిక్స్

సంస్థ: హమ్‌వీ టెక్ స్టైపెండ్: నెలకు రూ.20,000 దరఖాస్తు గడువు: అక్టోబరు 19
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, మార్కెట్ అనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/2d8ca7

బిజినెస్ డెవలప్‌మెంట్

సంస్థ: స్వీట్స్‌డ్యూడ్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 18
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, మార్కెటింగ్, నెగోషియేషన్ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్, ప్రొడక్ట్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు ☛ internshala.com/i/8094ca

టెలికాలింగ్

సంస్థ: ఒజెస్కా వెల్‌నెస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 19
అర్హతలు: టెలికాలింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు ☛ internshala.com/i/6f25be

3డీ యానిమేషన్

సంస్థ: వారుష్ ఎడ్యు టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.2,000-3,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 17
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఆడిషన్, క్రియేటివ్ సూట్, ప్రీమియర్ ప్రో, ఆటోడెస్క్ మాయ, బ్లెండర్ 3డీ నైపుణ్యాలు
☛ internshala.com/i/370116

ఫ్యూచర్ స్కిల్స్‌లో..

కాపీ రైటింగ్

స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 19
అర్హతలు: కాపీ రైటింగ్, ఇంగ్లిష్ రాయడంలో నైపుణ్యం ☛ internshala.com/i/7427ba

డేటా సైన్స్

స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 19
అర్హతలు: డేటా సైన్స్ నైపుణ్యం
☛ internshala.com/i/6df072

ప్రాంప్ట్ ఇంజినీరింగ్

స్టైపెండ్: నెలకు రూ.18,000 దరఖాస్తు గడువు: అక్టోబరు 19
అర్హతలు: బిజినెస్ అనలిటిక్స్, బిజినెస్ రిసెర్చ్, డేటా సైన్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/603eec

ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్

స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 19
అర్హతలు: ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం
☛ internshala.com/i/3c7327

శ్రేష్ఠమైన విద్యకు చిరునామా!

దేశంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్య అందిస్తున్నా విశిష్ట సంస్థలు మాత్రం కొన్నే. అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం వాటిలో ఒకటి. మేటి విద్యను సామాజిక దృక్పథంతో, లాభాపేక్ష లేకుండా అందిస్తోందీ సంస్థ. ఇక్కడ ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఎడ్, బీఏ, బీఎస్సీ, ఎంఏ కోర్సులు దాదాపు ఉచితంగా చదువుకోవచ్చు. వచ్చే విద్యా సంవత్సరంలో వీటిలో ముందస్తు ప్రవేశాలకు ప్రకటన వెలువడింది. పరీక్షలో చూపిన ప్రతిభ, ఇంటర్వ్యూలతో సీటు కేటాయిస్తారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, వారిలో సామాజిక స్పృహ పెంపొందేలా అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది. నిష్ణాతులైన బోధన సిబ్బంది, ఆధునిక వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం అన్నింటి మేళవింపుతో బెంగళూరులో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. భోపాల్‌లోనూ మరో క్యాంపస్ అందుబాటులోకి వచ్చింది. సామాజిక అవసరాలు నెరవేరేలా, సమాజానికి నాణ్యమైన మానవ వనరులు అందించే లక్ష్యంతో ఇక్కడి చదువులు రూపొందించారు. సైన్సెస్, ఆర్ట్స్, హ్యుమానిటీస్, బోధన రంగాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ సంస్థలో చదవడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. అన్ని కోర్సుల విద్యార్థులకూ ఉమ్మడి కరిక్యులమ్‌తోపాటు, ప్రతి కోర్సు

ఇక్కడ పీజీ, ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ ఎడ్ కోర్సులు చదివిన వారికి రూ.30 నుంచి 40 వేల నెల వేతనంతో పలు సంస్థలు ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి.

లోనూ మేజర్ (కంపల్సరీ), ఎలెక్టివ్‌లు ఉంటాయి. అన్ని కోర్సులూ ఫుల్ టైం రెసిడెన్షియల్ విధానంలో అందిస్తున్నారు.

ఫీజు, రాయితీ

బీఏ, బీఎస్సీ, బీఎస్సీ-బీఎడ్.. ఏ కోర్సులో చేరినా తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.4 లక్షలలోపు ఉంటే పూర్తి ఫీజు మినహాయింపు లభిస్తుంది. వసతి కూడా దాదాపు ఉచితమే. రూ.4-8 లక్షల లోపు ఉంటే 75 శాతం, 8-10 లక్షల మధ్య 50 శాతం, 10-12 లక్షల మధ్య ఉన్నవారికి 25 శాతం ఫీజు, వసతిలో రాయితీ లభిస్తుంది.

పీజీ అన్ని కోర్సులకూ రూ.2 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలకు పూర్తి మినహాయింపు లభిస్తుంది. 2 లక్షల నుంచి 4 లక్షల లోపు ఉంటే 75 శాతం, 4-6 లక్షల మధ్య ఉన్నవారికి 50 శాతం, 6-7 లక్షల మధ్య ఉంటే 25 శాతం ఫీజు తగ్గిస్తారు. రుణ సౌకర్యం ఉంది.

యూజీ కోర్సులకు ట్యూషన్, వసతి మొత్తం ఫీజు సుమారు రూ.16 లక్షలు. రెండేళ్ల పీజీ కోర్సులకు.. ఫీజు, వసతి నిమిత్తం మొత్తం రూ.4 లక్షలు చెల్లించాలి. అన్ని కోర్సులకు ఆహారానికి నెలకు రూ.5000 నుంచి రూ.6000 వరకు వెచ్చించాలి.

ప్రాంగణ నియామకాలు

కోర్సులు పూర్తిచేసుకున్నవారికి క్యాంపస్ ప్లేస్‌మెంట్ల ద్వారా అవకాశాలు లభిస్తున్నాయి. ఎన్‌జీవోలు, పరిశోధన సంస్థలు, సీఎస్ఆర్ విభాగాలు, ఆంత్రప్రెన్యూర్, విద్యా సంస్థలు వీరిని ఎంపిక చేస్తున్నాయి. పలు కంపెనీలు కోర్సు చివర్లో ప్రాంగణ నియామకాలూ చేపడుతున్నాయి. ఇక్కడ పీజీ, ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ ఎడ్ కోర్సులు చదివినవారికి రూ.30 నుంచి 40 వేల నెల వేతనంతో పలు సంస్థలు ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి. అనుభవం ఉన్నవారికి ఇంతకంటే పెద్దమొత్తమే వెచ్చిస్తున్నాయి.

సైన్సెస్, ఆర్ట్స్, హ్యుమానిటీస్, బోధన రంగాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ సంస్థలో చదవడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. అన్ని కోర్సులూ ఫుల్ టైం రెసిడెన్షియల్ విధానంలో అందిస్తున్నారు.

దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 22
పరీక్ష తేదీ: డిసెంబరు 24
వెబ్‌సైట్: https://azimpremjiuniversity.edu.in

ఆన్‌లైన్‌లోనూ..

ఈ సంస్థ ఆన్‌లైన్‌లో డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులూ అందిస్తోంది. ఆసక్తి ఉన్నవారు వీటిలో ప్రవేశానికీ దరఖాస్తు చేసుకోవచ్చు.

డిప్లొమా: ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, లెర్నింగ్ డిజేబిలిటీ.
పీజీ డిప్లొమా: రిసెర్చ్ ఫర్ సోషల్ యాక్షన్, డెవలప్‌మెంట్ లీడర్‌షిప్.

ఇవీ కోర్సులు

యూజీలో...

బీఏ: ఎకనామిక్స్, ఇంగ్లిష్, ఫిలాసఫీ, హిస్టరీ, సోషల్ సైన్స్.
బీఎస్సీ: మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ సస్టెయినబిలిటీ.
బీఎస్సీ బీఎడ్: బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్.
అర్హత: సంబంధిత గ్రూప్‌లో 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత లేదా ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం కోర్సులు చదువుతున్నవారై ఉండాలి. వయసు 21 ఏళ్లలోపు ఉండాలి.

పీజీలో...

ఎంఏ: ఎడ్యుకేషన్, డెవలప్‌మెంట్, పబ్లిక్ హెల్త్, ఎకనామిక్స్ (రెండేళ్లు)
అర్హత: ఎకనామిక్స్ కోర్సుకు డిగ్రీలో ఆ సబ్జెక్టును చదివుండాలి. మిగిలిన వాటికి ఏ విభాగంలోనైనా డిగ్రీ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఇంటర్, యూజీ చివరి ఏడాది కోర్సులవారూ అర్హులే.

బెంగళూరు క్యాంపస్‌లో ఎంఏ పబ్లిక్ హెల్త్ తప్ప అన్ని కోర్సులూ అందిస్తున్నారు. భోపాల్ క్యాంపస్‌లో.. బీఎస్సీ బయాలజీ, బీఏ ఎకనామిక్స్, బీఏ ఇంగ్లిష్, బీఏ హిస్టరీ, ఎంఏ ఎడ్యుకేషన్, మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కోర్సులు ఉన్నాయి. పీజీ కోర్సుల ఎంపికలో పని అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. యూజీ, పీజీ పరీక్షల మాదిరి ప్రశ్నలు సంస్థ వెబ్‌సైట్‌లో ఉన్నాయి.

యూజీ ప్రవేశపరీక్ష

బీఏ, బీఎస్సీ, బీఎస్సీ-బీఎడ్ అన్ని కోర్సులకూ ఉమ్మడిగానే పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో రెండు విభాగాలు ఉంటాయి. ఆబ్జెక్టివ్ విభాగంలో రీడింగ్ కాంప్రహెన్షన్, క్వాంటిటేటివ్ రీజనింగ్ విభాగాల్లో ఒక్కో దాంట్లో 20 చొప్పున ప్రశ్నలు వస్తాయి. అభ్యర్థి ఎంచుకున్న సబ్జెక్టు నుంచి 5 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి సరైన జవాబుకూ 2 మార్కులు ఉంటాయి. తప్పుగా గుర్తించినదానికి ఒక మార్కు చొప్పున తగ్గిస్తారు. మరో విభాగంలో ఒక వ్యాసరూప ప్రశ్నకు 200 పదాల్లో ప్రభావవంతంగా సమాధానం రాయాలి. మొత్తం పరీక్ష వ్యవధి 3 గంటలు.

పీజీ ప్రవేశ పరీక్ష

ఎకనామిక్స్ మినహా మిగిలిన ఎంఏ కోర్సులు అన్నింటికీ పరీక్ష ఉమ్మడిగానే ఉంటుంది. ఇందులో 2 విభాగాలుంటాయి. పార్ట్-1లో బహుళైచ్ఛిక ప్రశ్నలు వస్తాయి. ప్రశ్న పత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది. పరీక్ష వ్యవధి 2 గంటలు. రీడింగ్ కాంప్రహెన్షన్ 15, జనరల్ అండ్ క్వాంటిటేటివ్ రీజనింగ్ ఎబిలిటీ 15, సోషల్ అవేర్‌నెస్ 10 చొప్పున ప్రశ్నలు వస్తాయి. పార్ట్-2లో అభ్యర్థి ఎంచుకున్న కోర్సుకు సంబంధించి ఒక వ్యాసానికి 400 పదాల్లో వివరంగా సమాధానం రాయాలి. ఈ విభాగం వ్యవధి ఒక గంట.
యూజీ, పీజీ పరీక్షల్లో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూ నిర్వహించి కోర్సుల్లోకి తీసుకుంటారు.

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీలు

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలోని దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) కింది విభాగాల్లో 91 ఎగ్జిక్యూటివ్ ట్రైనీ ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
విభాగాలు: మెకానికల్/ ఎలక్ట్రికల్/ సివిల్/ సీ అండ్ ఐ/ ఐటీ/ మైనింగ్.
అర్హత: సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్‌తో పాటు గేట్ 2023 స్కోరు.
వయసు: 29 సంవత్సరాలు మించకూడదు. **ఎంపిక:** గేట్ 2023 స్కోర్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.300 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈఎస్ఎం అభ్యర్థులకు మినహాయింపు ఉంది). **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 30.10.2023.
వెబ్‌సైట్: https://www.dvc.gov.in/

సత్యజిత్ రే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫ్యాకల్టీ

కోల్‌కతాలోని సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన 12 ఫ్యాకల్టీ, 6 టీచింగ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఫ్యాకల్టీ పోస్టులు

- అసోసియేట్ ప్రొఫెసర్, డైరెక్షన్: 01
- అసోసియేట్ ప్రొఫెసర్, సినిమాటోగ్రఫీ: 01
- అసోసియేట్ ప్రొఫెసర్, ఎడిటింగ్: 01
- అసోసియేట్ ప్రొఫెసర్, సౌండ్ రికార్డింగ్ - డిజైన్: 01
- అసోసియేట్ ప్రొఫెసర్, యానిమేషన్: 01
- అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొడ్యూసింగ్ ఫర్ ఫిల్మ్ అండ్ టెలివిజన్: 01
- అసిస్టెంట్ ప్రొఫెసర్, డైరెక్షన్: 01
- అసిస్టెంట్ ప్రొఫెసర్, సినిమాటోగ్రఫీ: 01
- అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎడిటింగ్: 01
- అసిస్టెంట్ ప్రొఫెసర్, సౌండ్ రికార్డింగ్ అండ్ డిజైన్: 01
- అసిస్టెంట్ ప్రొఫెసర్, యానిమేషన్: 01
- అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రొడ్యూసింగ్ ఫర్ ఫిల్మ్ అండ్ టెలివిజన్: 01

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం ఉండాలి.

టీచింగ్ అసిస్టెంట్ పోస్టులు

- టీచింగ్ అసిస్టెంట్ (సినిమాటోగ్రఫీ ఫర్ ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా): 01
- టీచింగ్ అసిస్టెంట్ (ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్): 01
- టీచింగ్ అసిస్టెంట్ (రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా): 01
- టీచింగ్ అసిస్టెంట్ (సౌండ్ ఫర్ ఈడీఎం): 01
- టీచింగ్ అసిస్టెంట్ (ఎడిటింగ్ ఫర్ ఈడీఎం): 01
- టీచింగ్ అసిస్టెంట్ (డైరెక్షన్ అండ్ ప్రొడ్యూజింగ్ ఫర్ ఈడీఎం): 01

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమాతో పాటు పని అనుభవం.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31.10.2023.
దరఖాస్తు హార్డ్ కాపీ స్వీకరణకు చివరి తేదీ: 06.11.2023.
వెబ్‌సైట్: https://srfti.ac.in/

టెక్నికల్ అసిస్టెంట్, డీఈవో, హెల్పర్ పోస్టులు

తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్, జిల్లా కార్యాలయం తిరుపతి జిల్లాలో ధాన్య సేకరణకు సంబంధించి రెండు నెలల కాలానికి ఒప్పంద ప్రాతిపదికన కింది సిబ్బంది నియామకానికి ఆఫ్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. **టెక్నికల్ అసిస్టెంట్. అర్హత:** బీఎస్సీ (అగ్రికల్చర్/ మైక్రోబయాలజీ/ బయోకెమిస్ట్రీ/ బయోటెక్నాలజీ)/ బీఎస్సీ (బీజడ్‌సీ)/ బీఎస్సీ (లైఫ్ సైన్సెస్)/ డిప్లొమా (అగ్రికల్చర్).
2. **డేటా ఎంట్రీ ఆపరేటర్. అర్హత:** ఏదైనా డిగ్రీతో పాటు పీజీడీసీఏ.
3. **హెల్పర్. అర్హత:** ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. **వయసు:** టీఏ/ డీఈవో పోస్టులకు 21-40 ఏళ్లు; హెల్పర్‌కు 18-35 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** అకడమిక్ మార్కులు, పని అనుభవం, అదనపు విద్యార్హతలు(టీఏ/ డీఈవో పోస్టులకు) ఆధారంగా.
దరఖాస్తు: నోటిఫికేషన్ ప్రకారం నిర్ణీత నమూనాలో ఆఫ్‌లైన్ దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాల నకళ్లను జతచేసి రిజిస్టర్ పోస్టు ద్వారా లేదా వ్యక్తిగతంగా 'జిల్లా పౌర సరఫరాల మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్, జీటీ రోడ్, తిరుపతి, తిరుపతి జిల్లా' చిరునామాకు పంపాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 30-10-2023.
వెబ్‌సైట్: https://tirupati.ap.gov.in/